# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బీఆర్ఎస్‌కు మద్దతుగా నినాదాలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

■ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆ ర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ 21వ వార్డులో బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వార్డులో ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఓటును అభ్యర్థించాలని సూచించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ప్రతి గడపను తట్టాలని,ప్రతి పక్షపార్టీలు ఇస్తున్న మోసపూరిత హామీలపై ఓటర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. సమావేశంలో కౌన్సిలర్ సైదులుగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శేఖర్, వార్డు అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మధు, రాజుగౌడ్, బండారి, గిరిగౌడ్, కిరణ్, ఓం ప్రకాశ్, మోహన్‌గౌడ్, జంబులు, శివరాములు, ఇమ్రాన్, చెన్నయ్య, మల్లేశ్, శ్రీధర్, వెంకటయ్య, క్రాంతి పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న దశరథ్‌నాయక్, వెంకటేశ్‌గుప్తా, లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతున్నదని, కాంగ్రెస్ నాయకులవి గ్యారంటీ లేని హామీలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు సిద్ధిగారి సత్యం, లక్ష్మయ్య, అంజి, రాజేశ్, శివ, సిద్ధూ, శ్రీను, తుప్పరి కిరణ్‌తోపాటు మరో 50మంది వివిధ పార్టీల కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండవాలు కప్పారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అధికారం కోసం పాకులాడుతూ అమలుకి సాధ్యం కానీ హామీలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి, జైపాల్‌యాదవ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మాజీ ఎంపీటీసీ రంగయ్య, ఏఎంసీ డైరెక్టర్ లాయక్‌అలీ, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లక్పతీనాయక్, రైతుసమితి గ్రామాధ్యక్షుడు వెంకటేశ్, నర్సింహా, వార్డు సభ్యుడు మహేశ్, ఉపసర్పంచ్ శారద, పాండునాయక్, రమణ, నాయకులు టీకులాల్, అంజి, చందర్, రాజశేఖర్, శ్రీకాంత్, వేణు, శ్రీశైలం, నరేశ్, రాఘువ, కరుణాకర్, మధు, నిరంజన్, సాయి, పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి

కడ్తాల్, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి జైపాల్‌యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలతోపాటు మ్యానిఫెస్టోని వివరిస్తూ, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. కల్వకుర్తి అభివృద్ధి జైపాల్‌యాదవ్‌తోనే సాధ్యమని, ప్రజలు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నయ్య, ఉపసర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు సమితి అధ్యక్షుడు వెంకటేశ్, నర్సింహా, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, భిక్షపతి, మహేశ్, గణేశ్‌గౌడ్, రామచంద్రయ్య, నాయకులు ఇర్షాద్, మహేశ్, అంజి, మహేశ్, కృష్ణ, మధు, శ్రీను, రవి, వెంకటేశ్, శ్రీకాంత్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్వీ వేడుకలు

వెల్దండ, అక్టోబర్ 28 : మండలంలోని కొట్రలో ముస్లిం సోదరులు గ్యార్వీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.. గ్యార్వీ జెండాతో ఊరూగింపు నిర్వహించి స్థానిక దర్గా వద్ద జెండావిష్కరించారు. మత పెద్దలతో కలిసి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బషీరొద్దీన్, నజీరొద్దీన్, ఖలీల్, రవూఫ్, సద్దాం, దస్తగిరి, ఆరీఫ్, వహీద్ ఖాజా, జాహంగీర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు మూసివేత

కడ్తాల్, అక్టోబర్ 28 : చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని ఆలయాలను అర్చకులు, నిర్వాహకులు మూసివేశారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మ ఆలయంతోపాటు మండలంలోని ఆలయాల్లో పూజలు నిర్వహించి, ఉదయం 11గంటల అనంతరం మూసివేశారు. ఆదివారం ఉదయం మైసమ్మతల్లి ఆలయాన్ని శుద్ధి చేసి, అమ్మవారికి అభిషేకం, మహా నివేదన ప్రసాదం వితరణ అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఉంటుందని ఈవో స్నేహలత, ఫౌండర్ శిరోలి తెలిపారు.

## తనిఖీల్లో రూ.79వేలు సీజ్

ఊర్కొండ, అక్టోబర్ 28 : వాహనాల తనిఖీల్లో రూ.79వేలు పట్టుబడినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. మండలంలోని ముచ్చర్లపల్లి సమీపంలో శనివారం చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కొండ మల్లేపల్లికి చెందిన రామావత్ రాము వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.79వేలు పట్టుబడ్డాయన్నారు. వీటిని సీజ్ చేసినట్లు తెలిపారు.

## రేషన్ అక్రమదందాపై కఠిన చర్యలు



పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ రఘునందన్

ఆమనగల్లు, అక్టోబర్ 28 : రేషన్‌బియ్యం అక్రమ దందా చేసే అక్రమార్కులపై పీడీయాక్ట్ ప్రకారం నమోదు చేస్తామని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ రఘునందన్ హెచ్చరించారు. పట్టణంలోని రైస్‌మిల్లులను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రైస్‌మిల్లులు రేషన్‌బియ్యాన్ని విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేయడం జరిగిందన్నారు. రేషన్‌బియ్యం దందా ఎవరు చేసినా ఆ మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

ఊర్కొండ, అక్టోబర్ 28 : ప్రచారంలో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదని ఎంపీపీ రాధజంగయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరారెడ్డి అన్నారు. మండలంలోని బాల్యలోకతండాలో శనివారం నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముచ్చటగా మూడోసారి గెలుపే లక్ష్యంగా ప్రచారం సాగుతున్నదన్నారు. తండా సర్పంచ్, ఎంపీటీసీ గోపాల్‌గుప్తా ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

## బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా లక్పతీనాయక్

కడ్తాల్, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ పార్టీ కడ్తాల్ మండల ఉపాధ్యక్షుడిగా గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలోని పోచమ్మగడ్డ తండాకు చెందిన జర్పుల లక్పతీనాయక్ నియామకమయ్యారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ చేతుల మీదుగా ఆయన నియామాక పత్రాన్ని అందుకున్నారు. మండల ఉపాధ్యక్ష పదవితోపాటు ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడిగా నియమించిన ఎమ్మెల్యేకు లక్పతీనాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, ఉపసర్పంచ్ పాండునాయక్, నాయకులు టీకులాల్, పాండునాయక్, దశరథ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం

■ అసెంబ్లీ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, అక్టోబర్ 28 : కాంగ్రెస్ నమ్మితే కర్ణాటక ప్రజలు పడే గోసే మనకూ వస్తుందని కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. పదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ కేసీఆర్ పథకాలు అందాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. 70ఏండ్ల కాంగ్రెస్ చెప్పుకోవడానికి చేసిందేమీ లేదన్నారు. గిరిజనులను గుర్తించి తండాలను గ్రామ పంచాయతీలుగు ఏర్పాటు చేసింది బీఆర్ఎస్ అన్నారు. ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు ఇచ్చి కర్ణాటక ప్రజలను ఆగం చేసిందని, ప్రజలంతా రోడ్ల పైకి వస్తున్నారని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు 100సీట్లు రావడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారన్నారు. కల్వకుర్తిలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీను, వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీలు రాములు, వెంకటయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, మాజీ ఎంపీటీసీ బీమయ్యగౌడ్, నాయకులు గోపాల్‌నాయక్, జైపాల్‌నాయక్, కొండల్, శ్రీను, బాలు, ఉప సర్పంచ్ నర్సింహా ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## మాయమాటలు నమ్మి మోసపోవద్దు

ఆమనగల్లు, అక్టోబర్ 28 : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చోటులేదని, ఆ పార్టీలను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఏఎంసీ వైస్ చైర్మన్ గిరియాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మున్సిపల్ పరిధిలోని జంగారెడ్డిపల్లి, నుచ్చుగుట్ట, సాకిబండ, ఎర్రబీక్యతండా, వేముల కుంటతండాతోపాటు 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.16వేల పెట్టుబడి, ఆసరా ఫింఛన్లు రూ.5,016, సౌభాగ్యలక్ష్మి పథకంతో తెల్లరేషన్‌కార్డు ఉండి అర్హత కలిగిన మహిళకు రూ.3వేలు, కేసీఆర్ బీమా పథకం, దళితబంధు, గృహలక్ష్మి పథకాలు అమలు చేస్తారన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోఎంపీటీసీ కుమార్, సయ్యద్ ఖలీల్, వెంకటయ్య, జహంగీర్, సతీశ్, ప్రసాద్, శివ, హనీఫ్, అక్బర్, అఫ్సర్, కృష్ణ, అల్లాజీ, మైసయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఆమనగల్లు, అక్టోబర్ 28 : రాష్ట్రంలో ముస్లిం, మైనార్టీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు స్వయం ఉపాధి కింద రూ.లక్ష వందశాతం సబ్సిడీతో అందజేసి ఆర్థికంగా ఎదగడానికి ఎంతో తోడ్పాటునందించిందన్నారు. ముస్లిం మహిళలు స్వయం ఉపాధి పొందడానికి కుట్టుమిషన్లు అందజేశారని తెలిపారు. అదే విధంగా ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. మైనార్టీ గురుకుల పాఠశాలలు నెలకొల్పి కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తున్నట్లు పేర్కొన్నారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకుందని ఆయన దుయ్యబట్టారు. బీజేపీ పార్టీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ మత ఘర్షణలు సృష్టిస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నదని మండిపడ్డారు. కల్వకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో మైనార్టీ నాయకులు ఎండీ జహంగీర్, అక్బర్, మహబూబ్, మోహిజ్, షరీఫ్, ఫరూక్, బాబా నాసిరొద్దీన్ పాల్గొన్నారు.